క్లుప్తంగా

డిక్షనరీల పంపిణీ



డిక్షనరీలతో చిన్నారులు

ఖమ్మంఅర్బన్: నగరంలోని యూపీఎస్ వేణు గోపాల్ నగర్ పాఠశాలలో హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు ఇంగ్లీష్ డిక్షనరీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ జిల్లా మాజీ అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... మారుతున్న సమాజ, కాలమాన పరిస్థితులకు అనుగుణంగా పిల్లలు తమలో మార్పు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గుడిపుడి శ్రీనివాసరావు, జ్యోతి, బాధ్యులు వైవీ.ఏపూరి నాగేశ్వరరావు, ఆళ్ల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి సన్మానం



చరణ్‌ను అభినందిస్తున్న ఎస్సై జగదీష్

తిరుమలాయపాలెం: మండలంలోని తెట్టెల పాడు గ్రామానికి చెందిన కందుల చరణ్ పదో తరగతిలో 555 మార్కులు సాధించి బాసర ట్రిపుల్ ఐటిలో సీటు సాధించడంతో సోమవారం ఎస్సై కూచిపూడి జగదీష్ అభినందించారు. ఈ మేరకు చరణ్‌కు శాలువాతో సన్మానించి, ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్సై రంగారెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలి

ఖమ్మంలీగల్: న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఫెడరేషన్ ఆఫ్ లీగల్ ప్రొఫెషనల్స్ అధ్యక్షుడు తాళ్లూరి దిలీప్, లా సెక్రటరీ రేండ్ల తిరుపతి కోరారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లో హోం సెక్రటరీ రవిగుప్తాకు వినతిపత్రం అందజేశారు. అలాగే, ఖమ్మంలోని 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఏపీపీ పోస్టు కేటాయించాలని, బీసీ, ఎస్సీ, ఎస్టీ న్యాయవాదుల స్టైఫండ్ విడుదల చేయాలని, అసెంబ్లీ సమావేశాల్లో బీఎన్ఎస్ఎస్ 35(3) నోటీసు సవరణ చట్టం తీసుకురావాలని కోరారు. ఇంకా 35 ఏళ్లు దాటి క్రమం తప్పక ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదులకు వెల్ఫేర్ ఫండ్‌లో అవకాశం కల్పించాలని బార్ కౌన్సిల్ సెక్రటరీ నాగమణికి దిలీప్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది వేములపల్లి కిషోర్‌బాబు పాల్గొన్నారు.

'రైతుబీమా' అనర్హుల జాబితా ప్రదర్శన

రఘునాథపాలెం: మండలంలోని అన్ని పంచాయతీలలో రైతుబీమా పథకానికి అర్హత లేని రైతుల జాబితాలను సోమవారం ప్రదర్శించారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సిద్ధమైన ఈ జాబితాలను సంబంధిత పంచాయతీ కార్యాలయ నోటీసు బోర్డులపై ఉంచినట్లు ఏఓ అధికారి కర్నాటి ఉమామహేశ్వర్ రెడ్డి తెలిపారు. జాబితాలో తమ వివరాలు తప్పుగా ఉన్నాయని భావించే రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి సవరణలు చేయించుకోవాలని సూచించారు. రైతుల వయస్సు 59 ఏళ్లు దాటితే ఈ పథకానికి అనర్హులని ఏఓ తెలిపారు.

నగరంలో సినిమాలు

తిరుమల	కింగ్‌డమ్
వినోద	మహా అవతార్ నర్సింహా
సాయిరాం	బకాసుర రెస్టారెంట్
ఆదిత్య	సు ఫ్రం సో
శ్రీనివాస	అతడు, సయార(హిందీ)

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	48	బచ్చలికూర	4
వంకాయ	30		20
బెండకాయ	20	పాలకూర	3
పచ్చిమిర్చి	50		20
కాకర	26	చుక్కకూర	3
బోడ కాకర	140		20
బీర	30	తోటకూర	4
దొండ	30		20
పొట్లకాయ	30	గోంగూర	4
చిక్కుడు	46		20
గోరుచిక్కుడు	40	మెంతికూర	3
క్యాబేజీ	20		20
క్యాలీఫ్లవర్	40	కొత్తిమీర	1
ఆలుగడ్డ	24		25
చామగడ్డ	36	పుదీన	1
క్యారెట్	50		20
బీట్‌రూట్	36	-ఖమ్మం వ్యవసాయం	

రైతుల గుండెల్లో రైలు శబ్దం

నేలకొండపల్లి మీదుగా లైన్ వస్తోందని ప్రచారం

- ఇప్పటికే హైవే కోసం భూములు ఇచ్చిన పలువురు
- తాజాగా సోషల్ మీడియా ప్రచారంతో బెంబేలు



నేలకొండపల్లిలో సర్వే జరిగిన భూమి


నేలకొండపల్లి: నేలకొండపల్లి మీదుగా కొత్త రైలు మార్గం నిర్మించాలనే ప్రస్తావన మొదట్లో లేదు. గతంలో ముదిగొండ, నేరేడుచర్ల మీదుగా ఉండాలని అప్పట్లో ప్రతిపాదించారు. కొద్దిరోజుల తరువాత రూటు మారిందని.. నేలకొండపల్లి మీదుగా రైలు మార్గం వెళ్తుందంటూ సర్వే కూడా చేశారు.. కానీ సర్వే ఆగిపోవటంతో రైతులు ఊపిరిపీల్చుకున్నారు.. తాజాగా మండలం మీదుగానే రైలు మార్గం వస్తోందని.. అలైన్‌మెంట్‌లో మార్పులు, చేర్పులు జరిగాయని ఇందుకోసం రైతుల భూముల సర్వే చేస్తున్నారని సోషల్ మీడియాలో ప్రచారంతో రైతులు కంటి మీద కునుకు లేక బెంబేలెత్తుతున్నారు.

జాతీయ రహదారికి భూములు ఇచ్చిన రైతులు

ఇప్పటికే కోదాడ-జాతీయ 365 (ఏ) జాతీయ రహదారికి మండలంలోని పైనంపల్లి, రామచంద్రాపురం, నేలకొండపల్లి, బోదులబండ, సింగారెడ్డిపాలెం, ఆచార్లగూడెం, గువ్వలగూడెం తదితర గ్రామాలలో రైతుల నుంచి భూములను తీసుకున్నారు. తాజాగా రైలుమార్గానికి భూ సేకరణ ప్రభావం పడనుంది. జాతీయ రహదారికి ఇవ్వగా మిగిలిన కొద్దిపాటి భూములను సాగు చేసుకుని జీవిస్తున్నారు. అంతే పిడుగు లాంటి రైలులైన్ కొత్త మార్గం అంటూ సోషల్ మీడియాలో వైరల్ కావటంతో రైతులు ఉలిక్కిపడ్డారు. భూములను ఎట్టి పరిస్థితిల్లో ఇచ్చేది లేదని రైతులు తేల్చి చెబుతున్నారు.

మార్గం అంతా పాలేరులోనే..

డోర్నకల్ టూ మిర్యాలగూడెం రైలు మార్గంకు జిల్లాలో పాలేరు నియోజకవర్గంలో ఎక్కువగా రైతులకు నష్టం జరిగే అవకాశం ఉంది. తిరుమలాయపాలెం, ఖమ్మం రూరల్, కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లో రైతుల విలువైన భూములు మార్గంలో వెళ్లే అవకాశం ఉంది. సాగుభూములే ఆధారంగా జీవనం సాగిస్తున్న రైతులకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉంది. గతంలో జాతీయ రహదారి నిర్మాణానికి రెండు, మూడు పర్యాయాలు తీసుకున్నారు. రైలు మార్గాలు అలైన్‌మెంట్‌లో మార్పులు, చేర్పులపై రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులకు నష్టం జరగకుండా చూడాలని ఇప్పటికే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు.



గతంలో రూపొందించిన అలైన్‌మెంట్ మ్యాప్ (ఫైల్)

భూములు ఇచ్చేదే లేదు..



రైలు మార్గానికి ఇచ్చేది లేదు. ఇప్పటికే రోడ్డు నిర్మాణానికి ఇచ్చాం. మళ్లీ ఉన్న కొద్దిపాటి సాగు భూములు ఇస్తే మా జీవనాధారం ఎలా? ప్రభుత్వం అర్థం చేసుకోవాలి. ప్రజాప్రతినిధులు సంఘటితంగా దీనిపై కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలి. అంతే కాక ప్రత్యామ్నాయ మార్గం చూపించాలి.

– నెల్లూరి భరత్, బోదులబండ, రైతు

మాకు అక్కర్లేదు..



గతంలో జాతీయ రహదారికి ఎకరం పొలం కూడా ఇచ్చా. ఇప్పుడు రైలు మార్గానికి భూమి అంటే మేమెలా బతకాలి. మా భూముల్లో సర్వే కూడా చేయనివ్వం. మాకు ఎలాంటి రైలు అక్కర్లేదు. కాదని భూములు గుంజుకుంటే ఏమీ చేయాలో చేసి చూపిస్తాం. మా భూముల జోలికి రావొద్దు.

– భాగ్యమ్మ, బోదులబండ, మహిళా రైతు

రైతులకు నష్టం జరిగితే సహించం



రైల్వేలైన్‌తో రైతులకు నష్టం జరగకుండా రావాలి. హైవే కోసం విలువైన భూములు ఇవ్వగా రైలు మార్గం కోసం కోరటం సరికాదు. ప్రత్యామ్నాయంపై రైల్వేశాఖ అధికారులు చూడాలి. అంతే కానీ రైతులను మరింత దెబ్బతీసే విధంగా రైలు మార్గం ఉంటే సహించేం.

– మారిశెట్టి వెంకటేశ్వరరావు, సీపీఐ మండల కార్యదర్శి, నేలకొండపల్లి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



ఖమ్మం మామిళ్లగూడెం: చెక్కులు పంపిణీ చేస్తున్న మేయర్ నీరజ



ఖమ్మంరూరల్: చెక్కులతో లబ్ధిదారులు

ఖమ్మం మామిళ్లగూడెం: ప్రజల ఆకాంక్షలన్నీ కాంగ్రెస్ తీరుస్తుందని కేఎంసీ మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. ఈ మేరకు సోమవారం నగరంలోని పలు డివిజన్లలో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అర్హులందరికీ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను మంజూరు చేస్తుందని, అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమగ్ర చర్యలు తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, ఖమ్మం 3 టౌన్ ఏరియా కో ఆర్డినేటర్ బాలగంగాధర్ తిలక్, దేవత, శంకర్‌నాయక్, బాణాల లక్ష్మణ్, కన్నం ప్రసన్న కృష్ణ, సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ రుణావత్ రమాదేవి, వెంకటరమణ, శ్రీనివాసరావు, వనవాసం రవీందర్ రెడ్డి, భుజంగరావు, జహీర్‌భాయ్, చంద్రరావు, కొండలరావు, కమలాకర్, వినయ్, వెంకట్, నవీన, ముత్యం, కొండల్ పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్: పేద ప్రజలకు వరం సీఎంఆర్ఎఫ్ అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి అన్నారు. క్యాంప్ కార్యాలయంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతీ నెలా నియోజకవర్గానికి 400 మందికి పైగా లబ్ధిదారులకు రూ.కోటి విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పొంగులేటి చొరవతో వస్తున్నాయన్నారు.

రఘునాథపాలెం: మండలంలోని చిమ్మపూడి గ్రామంలో సోమవారం సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు మండల సమన్వయ కమిటీ కన్వీనర్ దీప్లా నాయక్ అందజేశారు. నాయకులు జోనబోయిన పాపయ్య, కోటేరు నర్సిరెడ్డి, ఎర్ర కరుణాకర్ రెడ్డి, గోవర్ధన్, వెంకన్న, తూము సత్యనారాయణ, భద్రారెడ్డి శశిధర్‌రెడ్డి, మనోహర్ రెడ్డి, యాదగిరి, అచ్చయ్య, సీపీఐ గ్రామ కార్యదర్శి సత్యనారాయణ తదితరులు హాజరయ్యారు.

ఖమ్మంలో డెంగీ కలవరం

- 15 రోజుల్లో 10 కేసుల నమోదు

ఖమ్మంమయూరిసెంటర్: జిల్లా కేంద్రంలో డెంగీ కేసులు పెరుగుతుండడంతో అటు అధికారులు, ఇటు ప్రజల్లో ఆందోళన మొదలైంది. గత 15 రోజుల్లోనే నగరంలోని వివిధ ప్రాంతాల్లో పది కేసులు నమోదైనట్లు అధికారులు పేర్కొంటున్నారు. డెంగీ జ్వరంతో ఉన్న వ్యక్తిని కుట్టిన దోమ మరొకరిని కుట్టడంతో కేసుల సంఖ్య పెరుగుతోందని చెబుతున్నారు. ఈనెల 7వ తేదీన ఒకేరోజు ఐదు కేసులు నమోదు కావడం గమనార్హం. అయితే, 8వ తేదీ తర్వాత నివేదికలు అందితే కేసుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని సమాచారం. ఈ నేపథ్యాన అధికారులు ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో యాంటీ లార్వా టిమోపాస్ స్ప్రే చేయిస్తున్నారు. అలాగే, ఇంటింటికీ వెళ్లి నిల్వ నీటిని పడబోయిస్తున్నారు. డెంగీ కేసులు నమోదైన ఇళ్ల చుట్టూ 60 ఇళ్లలోని వారిని పరీక్షించడంతో పాటు దోమల నివారణ మందు పిచికారీ చేయిస్తున్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన బైక్

ఖమ్మంఅర్బన్: ఖమ్మం శ్రీశ్రీ సర్కిల్‌లో ఆగి ఉన్న కర్ణాటక రాష్ట్రానికి చెందిన లారీని రాంగ్‌రూట్‌లో వచ్చిన ద్విచక్రవాహనదారుడు ఢీకొట్టాడు. సర్కిల్‌లోని టీ షాప్ వద్ద లారీని నిలపగా.. ఎదురుగా వచ్చిన ద్విచక్రవాహనదారుడు ఢీకొట్టాక అక్కడి నుంచి పారిపోయాడు. ఈ మేరకు ముందు జాగ్రత్తగా లారీ డ్రైవర్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని ఖమ్మం అర్బన్ పోలీసులు తెలిపారు.

దాడి ఘటనలో ముగ్గురిపై కేసు

రఘునాథపాలెం: రఘునాథపాలెంకు చెందిన అజయ్, వంశీపై అశోక్, నాని వెంకటేష్ దాడి చేసినట్లు అందిన ఫిర్యాదుతో సోమవారం కేసు నమోదు చేసినట్లు సీఐ ఉస్మాన్ షరీఫ్ తెలిపారు. ఇటీవల ఓ హీరో పుట్టినరోజు సందర్భంగా తమను పిలిచి ఘర్షణ పడగా, మరుసటి దాడి చేశారని ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.

చెరువుమాధారం నిండుగా..



అలుగు పోస్తున్న చెరువుమాధారం చెరువు

నేలకొండపల్లి: ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని చెరువుమాధారం చెరువు నిండు కుండలా ఉంది. సోమవారం నాటికి చెరువు 7.7 అడుగులకు చేరి అలుగు పోస్తుంది. దీంతో ఆయకట్టు పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రాయగూడెం, చెరువుమాధారం, బుద్ధారం, రాజారాంపేట, తదితర గ్రామాల్లో సాగు పనులు ప్రారంభించారు. రెండు రోజుల్లో చెరువు నుంచి దేవినేని వెంకటరమణ కెనాల్‌కు నీరు విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక




విద్యార్థులను అభినందిస్తున్న సర్వజ్ఞ డైరెక్టర్ నాగేంద్రకుమార్

ఖమ్మం సహకారనగర్: ఇటీవల కొత్తగూడెం జిల్లాలో జరిగిన రాజీవ్‌గాంధీ మెమోరియల్ క్రికెట్ ట్రోఫీ అండర్-14లో తమ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని సర్వజ్ఞ పాఠశాల డైరెక్టర్లు ఆర్‌వి.నాగేంద్రకుమార్, నీలిమలు తెలిపారు. ఈ మేరకు ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సోమవారం పాఠశాలలో అభినందించారు. ఆరుగురు విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపిక కావటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

లబ్ధిదారుల సంబురాలు

రఘునాథపాలెం: మండలంలోని చింతగుర్తి పంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు సోమవారం సంబురాలు జరుపుకున్నారు. గ్రామంలో ఐదుగురు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున మొత్తం రూ.5 లక్షలు ఖాతాల్లో జమ కావడంతో సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. గ్రామంలో మొత్తం 34 ఇళ్లకు గాను 15 ఇళ్లు బేస్మెంట్ స్థాయికి చేరుకున్నాయని కార్యదర్శి రాంబాబు పేర్కొన్నారు.



పాలాభిషేకం చేస్తున్న లబ్ధిదారులు

వెంటనే పరిశీలించాలి, పరిష్కరించాలి

- కేఎంసీ గ్రీవెన్స్‌లో కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య



కేఎంసీ కార్యాలయంలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కమిషనర్ అభిషేక్ అగస్త్య

ఖమ్మంమయూరిసెంటర్: ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆదేశించారు. కేఎంసీలోని మున్సిపల్ కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయాల్లో సోమవారం ఏర్పాటు చేసిన గ్రీవెన్స్‌కు ప్రజల నుండి 27 ఫిర్యాదులు అందాయి. ఈ మేరకు కేఎంసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్‌లో కమిషనర్ అభిషేక్ అగస్త్య ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. 15వ డివిజన్‌లో 60 ఇళ్లకు పన్ను విధించడం లేదని, నంబర్లు కేటాయించినా అవి ఆన్‌లైన్‌లో చూపించడం లేదని స్థానిక నాయకులు కమిషనర్‌కు వివరించారు. విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఇక నార్త్, సౌత్ జోనల్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్‌కు ప్రజల నుండి ఫిర్యాదులు అందలేదు. నార్త్‌జోన్ బల్లేపల్లి కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్‌లో ఒక్కరు మాత్రమే డబుల్ అసెస్‌మెంట్‌పై ఫిర్యాదు చేశారు.

స్థానిక సమస్యలపై స్పందించండి..



మాట్లాడుతున్న కోటేశ్వరరావు

ఖమ్మం మామిళ్లగూడెం: పాలస్తీనా కోసం ర్యాలీలు నిర్వహిస్తున్న వారు స్థానిక సమస్యలపై మాత్రం మౌనం వహిస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ఎద్దేవా చేశారు. పాలస్తీనాకు సంఘీభావంగా నిర్వహించిన ర్యాలీని నిరసిస్తూ బీజేపీ సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మానవత్వం పేరుతో ఓటు బ్యాంక్ రాజకీయాలు చేస్తున్నారని, మత పరమైన భావజాలాన్ని నింపే ప్రయత్నం చేయడం దేశ హితానికి విరుద్ధమన్నారు. పాలస్తీనాను సమర్థిస్తూ దేశానికి సాయం చేసిన ఇజ్రాయిల్‌ను విమర్శించడం సరికాదన్నారు. ర్యాలీలో విద్యార్థులు ఎలా పాల్గొన్నారని ప్రశ్నించారు. కాశ్మీర్‌లో 27 మంది హిందువులను ఉగ్రవాదులు హతమార్చిన ఘటనపై ఆ నాయకులు నోరు మెదపడం లేదన్నారు. అనంతరం కలెక్టర్‌తో పాటు ఏసీపీ రమణమూర్తికి వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు గంటేల విద్యాసాగర్, సన్నె ఉదయ ప్రతాప్, దేవకి వాసుదేవరావు, నున్న రవికుమార్, అల్లిక అంజయ్య, మందడపు సుబ్బారావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, మందా సరస్వతి, వెంకటేశ్వర్లు, ఆర్‌వీఎస్ యాదవ్, ఈదుల భద్రం, సుధాకర్, రజినీ రెడ్డి, శ్రీరామనేనిమణి తదితరులు పాల్గొన్నారు.

కలశయాత్రను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న మల్లిబాబు

ఖమ్మంఅర్బన్/ ఖమ్మం గాంధీచౌక్: జిల్లాలో ఈనెల 13, 14వ తేదీల్లో జరగనున్న యాదవ రైజింగ్ కలశయాత్రను జయప్రదం చేయాలని అఖిల భారత యాదవ మహాసభ నాయకులు పిలుపునిచ్చారు. మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షుడు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షుడు చిలకల వెంకటనరసయ్య సోమవారం వివరాలు వెల్లడించారు. 1962 భారత్-చైనా యుద్ధంలో అమరులైన అహిర్ (యాదవ) రెజిమెంట్‌కు చెందిన 114 మంది వీరుల త్యాగాలను నిర్లక్ష్యం చేయడమే కాక రెజిమెంట్‌నే రద్దు చేశారని ఆరోపించారు. ఈమేరకు వీరుల స్మృతిగా చేపడుతున్న కలశ యాత్ర 13న జిల్లాకు చేరుకోనుండగా.. 14న ఉదయం మహబూబాబాద్‌కు బయలుదేరుతుందని తెలిపారు. చిత్తారు సింహాద్రి, మొరిమేకల కోటయ్య, పొదిల సతీష్, శ్రీనివాస్, వెంకన్న, కొమరయ్య ఉన్నారు.


అమరవీరులకు నివాళి



మాట్లాడుతున్న వీరభద్రం

ఖమ్మం మామిళ్లగూడెం: మాల అమరవీరులకు మాల మహానాడు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం అంబేడ్కర్ భవన్‌లో నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ... 1997 ఆగస్టు11న చలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమానికి వచ్చిన మాలలపై అప్పటి సీఎం చంద్రబాబునాయుడు గుర్రాలతో తొక్కించి, లాఠీచార్జి చేయించగా పలువురు ప్రాణాలు కోల్పోయారన్నారు. వారిని స్మరించుకుంటూ సంస్మరణ సభలు నిర్వహించి నివాళులర్పిస్తున్నామన్నారు. ముదుసు జాకో ప్రతాప్, లింగాల రవికుమార్, బాబురావు, సత్యనారాయణ, భాస్కర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి శ్రీనివాస్, కనకరాజు, పేరం మల్లయ్య, ఉపాధ్యక్షులు బాలగంగాధర్, భాస్కర్, గోవింద్, రమేష్, సంజీవరావు, నరసింహారావు ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుడికి నివాళి..



నివాళులర్పిస్తున్న హనుమంతరావు

రఘునాథపాలెం: మండలంలోని కోర్రతండ గ్రామంలో ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ నాయకుడు ధరావత్ రామచంద్ర సంతాప సభ సోమవారం నిర్వహించగా ఆయన చిత్రపటానికి ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు, కొర్ర వీరన్న, కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షులు శ్యామ్లాల్ నాయక్, భూక్య చిన్నయ్య నాయక్, చిన్న ఉన్నారు.

అబ్బాయికి వయస్సు రాలేదని పెళ్లికి బ్రేక్

ఖమ్మంఅర్బన్: నిర్ణీత వయస్సు రాకముందే అబ్బాయికి పెళ్లి చేస్తున్నారనే సమాచారంతో ఐసీడీఎస్ అధికారులు అడ్డుకున్నారు. నగరంలోని దానవాయిగూడెంకు చెందిన 20ఏళ్ల యువకుడికి 19ఏళ్ల అమ్మాయితో వివాహానికి సోమవారం ఏర్పాట్లు చేశారు. అయితే, అబ్బాయి మేజర్ కాదని అందిన ఫిర్యాదుతో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సత్యశీల విచారణ అనంతరం ఖమ్మం అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పెళ్లి నిలిపివేయించినట్లు సీఐ భానుప్రకాష్ తెలిపారు.

65 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు

ఖమ్మంక్రైం: జిల్లా కేంద్రంలో మద్యం తాగి వాహనాలు నడిపే వారిని గుర్తించేలా స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు ట్రాఫిక్ సీఐ బెల్లం సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు శని, ఆదివారం నిర్వహించిన డ్రైవ్‌లో మద్యం మత్తులో వివిధ వాహనాలు నడుపుతున్న 65 మందిపై కేసు నమోదు చేశామని వెల్లడించారు. అలాగే, గత వారం రోజుల్లో సైలెన్సర్ మార్చిన 32 బైక్‌లను సీజ్ చేశామని తెలిపారు. ద్విచక్రవాహనాలు నడిపే వారు హెల్మెట్ ధరించకున్నా, మద్యం మత్తులో వాహనం నడిపినా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అలాగే, నంబర్ ప్లేట్ లేని, సైలెన్సర్ మార్చిన వాహనాలను సీజ్ చేస్తామని సీఐ స్పష్టం చేశారు.

అక్రమ అరెస్ట్ గర్హనీయం

నేలకొండపల్లి: పార్లమెంట్ నుంచి ఈసీ కార్యాలయం వరకు ర్యాలీ చేస్తున్న కాంగ్రెస్ అగ్రనేతలను అరెస్ట్ చేయటం సిగ్గు చేటని కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని, బీజేపీ పతనం మొదలైందన్నారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, కడియాల నరేష్ ఉన్నారు.

నులిపురుగుల నివారణతో ఆరోగ్యవంతమైన జీవితం

- జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం
- పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



నేలకొండపల్లి: మాత్రలు వేస్తున్న తహసీల్దార్ వెంకటేశ్వర్లు



తిరుమలాయపాలెంలో..

నేలకొండపల్లి: నులిపురుగుల నివారణతో ఆరోగ్యవంతమైన జీవితమని మండల వైద్యాధికారి డాక్టర్.ఆర్.శ్రావణ్‌కుమార్ సూచించారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నారులలో రక్తహీనత, పౌష్టికాహారం లోపం వలన నులిపురుగుల వస్తాయని, వీటిని పట్టించుకోకపోతే ప్రాణాంతక పరిణామాలు సంభవిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, ఎంఈఓ బి.చలపతిరావు, తహసీల్దార్ వి.వెంకటేశ్వర్లు, వైద్యాధికారులు సన, నాగమణి, అర్జున్ గౌతమ్, హెచ్ఈవో వీరన్న తదితరులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: నులిపురుగుల నివారణ మాత్రలు తీసుకోవడంతో పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని మండల స్పెషల్ ఆఫీసర్ ధనసిరి పుల్లయ్య అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా తిరుమలాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. అదేవిధంగా సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జల్లెపల్లి పాఠశాలలో మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీఓ సిలార్‌సాహెబ్, ఎంఈఓ శ్రీనివాస్, హెచ్ఎంలు విజయకుమారి, రాజేష్, ఉపాధ్యాయులు పెసర ప్రభాకర్‌రెడ్డి, ఏఎన్ఎం నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కూసుమంచి: మండలంలోని కస్తూర్బా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎస్ఓ అజితకుమారి ప్రారంభించి మాట్లాడారు. ఈమాత్రలను ప్రతీ ఆరునెలలకు ఒకసారి వేయటంతో నులిపురుగులను నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.